నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,27 సెప్టెంబర్ 2024

ఇది పేదల ప్రభుత్వం.. ఎమ్మెల్యే బండారు

– ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యం రీఎంబర్స్మెంట్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన మెర్ల చంద్రావతికి గురువారం 40 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందజేశారు. గతంలో ప్రమాదవశాత్తూ గాయపడి వైద్యం చేయించుకున్న ఖర్చులను తిరిగి రావడంతో చంద్రావతి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే సత్యానందరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి దరఖాస్తు చేసిన వాటిలో మొదటిగా వచ్చిన చెక్కును చంద్రావతికి అందించామని, పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ మెర్ల రాము, గ్రామ టిడిపి అధ్యక్షులు మల్లవరపు నాగరాజు, మెర్ల లక్ష్మిపతి, గుండుబోగుల రామకృష్ణ, కొమ్మర వీర రాఘవులు, మెర్ల అప్పన్న, మెర్ల సూరిబాబు, మెర్ల వెంకటేశ్వరరావు, మెర్ల అప్పన్న, సూర్యరావు, మెర్ల వెంకటేశ్వర్లు, డేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యంతో ఇథనాల్

పేదలకు రాయితీపై అందజేసే రేషన్ బియ్యం...పక్కదారి పడుతోంది. కూటమి ప్రభుత్వం రాయితీపై పేదలకు అందజేస్తున్న రేషన్ బియ్యం... పెద్దాపురం నియోజకవర్గం చినబ్రహ్మదేవం కె.బి.కె. బయోటెక్ ప్రై. లిమిటెడ్ ఇథలిన్ కంపెనీ దళారులకు వరంగా మారుతోంది. రేషన్ బియ్యాన్ని మద్యం తయారీకి వినియోగిస్తూ...సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం తయారీకి కెబికె సంస్థ సరికొత్త దందాకు తెరలేపాయి. బార్లీ, మొక్కజొన్న బాగా రేటు పెరగడంతో రేషన్ బియ్యాన్ని ఇథనాల్ తయారీకి ఉపయోగిస్తున్నాయి. దళారులను ప్రోత్సహించి తమకు కావాల్సిన ముడిసరుకు రేషన్ బియ్యాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి చినబ్రహ్మదేవం రప్పించుకొంటున్నాయి... ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో కొన్ని రైస్ మిల్లర్ల నుంచి నేరుగా పెద్దాపురం నియోజకవర్గం చినబ్రహ్మదేవంలోని ఓ లిక్కర్ ఫ్యాక్టరీకి రేషన్ బియ్యాన్ని తరలించే ప్రక్రియ వెనుక కొందరు పౌరసరఫరాల శాఖకు చెందిన అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోని ఓ కానిస్టేబుల్ దగ్గరుండి నడిపిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. తనిఖీల పేరిట రైస్‌మిల్లులను సందర్శించడం, అక్కడ లోసుగులను ఆసరాగా చేసుకొని నెలమామూళ్ళతోపాటు డబ్బులు వసూలు ఈ కానిస్టేబుల్ ద్వారా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మూడురోజుల క్రితం ఓ రాజుగారికి చెందిన బ్రోజర్ కాకినాడ బీచ్‌రోడ్డులో మూడు వేల లీటర్ల యానాం డీజల్‌తో దొరకగా ఇతగాడు రూ. రెండు లక్షల యాభైవేలకి మాట్లాడుకొని వదిలివేసినట్లు బహిరంగంగా చెబుతున్నారు. రేషన్ బియ్యం పక్కదారికి తెరవెనుక బాగోతాన్ని అధికారులే నడుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. బియ్యం తరలింపుపై అనేక ఆంక్షలు ఉండడంతో రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి లిక్కర్ కంపెనీలకు విక్రయిస్తున్నారు. చినబ్రహ్మదేవం గ్రామంలోని లిక్కర్ కంపెనీకి ప్రతీరోజూ ముప్పై లారీలకు పైగా నూకల రవాణా సాగుతుంది. ఇథనాల్ తయారీకి వినియోగించే ఆల్కహాల్‌లో రేషన్ బియ్యం కీలకంగా మారాయి. చౌకగా నూకల సరఫరా జరుగుతుండడం, ఆయా లిక్కర్ కంపెనీకి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారుల అండతో లిక్కర్ కంపెనీ, ఆ కంపెనీ యొక్క దళారీ వ్యవస్థ కోట్ల రూపాయలు దండుకుంటున్నాయి... విశేషమేమిటంటే జిల్లాలో దాదాపు 300 ప్రదేశాల్లో రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చే మిషన్లను రైలుమిల్లు



యజమానులు ఏర్పాటు చేసుకున్నారంటే ఈ దందా అక్రమార్కులకు ఎంత వరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. పెద్దాపురం నియోజకవర్గం చినబ్రహ్మదేవంలో ఇథనాల్ తయారీకి పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రేషన్ డాన్, దళారులపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 3 లో..

- మద్యం తయారీకి రేషన్ బియ్యం... నెలకు వందల టన్నులు పక్కదారి
- కాకినాడ జిల్లాలో కోట్లలో దందా... చినబ్రహ్మదేవం కేంద్రంగా రేషన్ మాఫియా
- ఓ ఎక్స్‌పోర్టరే రేషన్ డాన్... ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల అండ
- లిక్కర్ కంపెనీలు, పౌల్ట్రీలకు తరలింపు... ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి రోజుకు 30 లారీలు పైగానే
- లిక్కర్ కంపెనీలకు రేషన్ బియ్యం నూకలుగా చేసి తరలింపు దందా మళ్ళీ మొదలైంది..
- కిలో రూ.10కి కొనుగోలు..28కి విక్రయం... పక్కదారి పడుతున్న పేదల బియ్యం

ఇదేంది సారూ..?

..లోపలికి వెళ్లాలంటే బోటు కావాలి సారు..!

కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి : కాకినాడ రూరల్ పరిధిలోని కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయం పూర్తిగా నీటి మునిగింది. బయటివారు లోపలికి వెళ్లేందుకు, లోపల వారు బయటకు వచ్చేందుకు దారి లేదు. మెరక చేయిద్దామంటే మండల పరిషత్‌లో నిధులు లేవు. మండల పరిషత్తు నిధులు లేక పూర్తిగా దివాలా తీసింది. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు వందల కోట్ల రూపాయల పనులు చేశారు. బిల్లులు తీసుకున్నారు. మండల పరిషత్ నుంచి నిధులు ఇచ్చారు. కానీ ఈ కార్యాలయం వైపు ఎవరూ తొంగిచూడలేదు. అధికారులు కూడా వచ్చాము. వెళ్ళాము అన్న విధంగా పనిచేసారు. దీంతో రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పరిస్థితి ఇలా తయారయింది. అధికారులకు జీతాలు వస్తున్నాయి. కార్యాలయానికి రాకపోయినా ఇబ్బందులేదు. తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానికి వెళ్ళేందుకు బోటు ఏర్పాటు చేయండి అని కోరుతున్నారు ప్రజలు.

పసుపు సైనికుడికి ఘన నివాళి

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం మల్లికార్జునరావు బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. పేరం మల్లికార్జునరావు పార్థవదేహాన్ని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరం మల్లికార్జునరావు 40 సంవత్సరాలుగా పార్టీ ఉడుదుడుకల్లో నిలబడి నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం పార్టీ బలోపేతం కోసం అలుపెరుగని పోరాట యోధుడు పేరం అని ఆయన అన్నారు. ఎటపాక మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్ మాట్లాడుతూ బూత్లెవల్లో పార్టీ ఏజెంట్‌గా 40 సంవత్సరాలు పురుషోత్తపట్నంలో సేవలందించినవారు పేరం మల్లికార్జున్ రావు అని పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జి గిరి రవితేజ, తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి గోదేటి రవికుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, మువ్వా రాము, అనుగోజు మురళి, పెద్దినేని రాంబాబు తదితరులు పేరం మల్లికార్జునరావు పార్థివదేహానికి నివాళులర్పించడం జరిగింది.

బి.ఎన్.ఆర్. & పి.ఆర్.ఆర్. ట్రస్ట్‌కు బెస్ట్ కమ్యూనిటి అవుట్చ్ ప్రోగ్రామ్ అవార్డు

కాకినాడ, మేజర్ న్యూస్ : బర్రి నాగేశ్వరరావు & పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కు బెస్ట్ కమ్యూనిటి అవుట్చ్ ప్రోగ్రామ్ అవార్డు ఢిల్లీకి చెందిన ఇండియా సి.ఎస్.ఆర్. సస్టైనబులీటి కాన్క్లేవ్ సంస్థ అందించడం శుభపరిణామని అని బి.ఎన్.ఆర్. & పి.ఆర్.ఆర్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ వి.ఎస్.ఎన్. మూర్తి పేర్కొన్నారు.కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోగల బర్రి నాగేశ్వరరావు & పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ జరిగింది. తొలుత ట్రస్ట్ ఫౌండర్స్ బర్రి నాగేశ్వరరావు పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చిత్రపఠానికి పుష్పాంజలిని ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ట్రస్టీ వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీకి చెందిన ఇండియా సి.ఎస్.ఆర్. సస్టైనబులీటీ సంస్థ మన ట్రస్ట్‌కు బెస్ట్ కమ్యూనిటి అవుట్చ్ ప్రోగ్రామ్ అవార్డును అందించింది.

ఈ అవార్డుతో ట్రస్ట్ బాధ్యత మరింత పెంచిందని అన్నారు. అనంతరం వరల్డ్ లంగ్ డేని పురస్కరించుకుని మెడికవర్ హాస్పటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపన్ను ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో దృష్టి ఐ హాస్పటల్ వైద్య శిబ్బంది కంటి పరీక్షలు చేసారు.మెడికవర్ హాస్పటల్ సెంటర్ హెడ్ ఎం.సుభాకరరావు, జనరల్ ఫిజిషియన్ డా. కె.వంశీకృష్ణ, డి.ఎం.ఓ. డా. చాందిని లు పాల్గొని రోగులకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు చేసారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మెడికవర్ హాస్పటల్ సెంటర్ హెడ్, వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ట్రస్టీలు భారతీ, శాంతి, ట్రస్ట్ సభ్యులు ఏడుకొండలు, తాతారావు, వి.మల్లిఖర్జునరావు, ఆర్.జి.రామారావు, జె.ఎన్.వి.శ్రీనివాస్, వినయ్, సత్యవేణి, రామకృష్ణ, జగదాంబ, ఎ.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో త్రాగునీటి బోరు వేయించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని గురువారం సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో త్రాగునీటి సమస్య జటిలంగా ఉండటంతో 200 మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఉన్న బోరు పూడుకుపోయి నీరు సక్రమంగా రాక విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా వీలు లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హాస్టల్ వార్డెన్ తాతాజీ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌ను సంప్రదించి హాస్టల్ యొక్క పరిస్థితిని నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తెలుసుకున్న జమాల్ ఖాన్ హాస్టల్‌కు స్వయంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించటం జరిగింది. అనంతరం గురువారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోరు వాహనాన్ని భద్రాచలం నుంచి తెప్పించి 100 అడుగుల బోరు స్వయంగా తానే ఉండి వేయించడం జరిగింది. బోరు వేస్తున్న విషయం స్థానిక ఎంపీడీవో రవికుమార్ తెలుసుకొని బోరు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు.

ప్రభుత్వ ఉద్యోగి వార్డెన్ స్థాయి వ్యక్తి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి నందుకు నేడు 60 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. స్థానిక సమస్యలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు కలిగే సమస్యలను తన సమస్యలుగా భావించి తానే స్వయంగా వెళ్లి పరిస్థితిని గమనించి తమ సిబ్బంది ద్వారా ప్రజాసమస్యల పరిష్కరిస్తున్న వైద్యులు జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమన్నారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ తాగునీరు లేకపోతే పిల్లలు ఎంత ఇబ్బంది పడతారో తనకు తెలుసునని అన్నారు. పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని మంచి చదువులు చదివి సొసైటీ కి మంచి పేరు తేవాలని అన్నారు. సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎస్.కే.రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బయటపడుతున్న అవినీతి వీలలు

– గత ప్రభుత్వ హయాంలో వెలుగు ప్రాజెక్టులో రూ 14 కోట్లు గోల్మాల్
– చర్యల కోసం మాజీ ఎమ్మెల్యే డిమాండ్
– స్పందించిన సెర్ప్ మంత్రి – కిందిస్థాయిలో ముగ్గురిపై వేటు
– ముగ్గురు ఏపీఎంలను కాపాడే యత్నం

కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా తొందరపాటు చర్యలకు పాల్పడకుండా విచారణకు ఆదేశించి నిజానిజాలు నిగ్గు తేలుస్తోంది. ఇలాంటి నేపథ్యంలో డిఆర్డిఏ కు సంబంధించి వెలుగు ప్రాజెక్టులో 14 కోట్ల రూపాయలు అవినీతి పిఠాపురం నియోజవర్గ పరిధిలో జరిగింది. దీనిపై మాజీ ఎమ్మెల్యే, టిడిపి పిఠాపురం ఇన్చార్జి వర్మ చర్యల కోసం డిమాండ్ చేశారు. కానీ ఉన్నత స్థాయి అధికారులు కింది స్థాయిలో ముగ్గురిని బలిచ్చి ముగ్గురు ఏపిఎంలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారు.పిఠాపురం మండలంలో 190 గ్రూపులకు సంబంధించి 14 కోట్ల రూపాయల అవినీతి జరిగింది. అసలు డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకోలేదు. కానీ వారి పేరిట కొందరు 14 కోట్ల రూపాయలు డ్రా చేసేసారు. ఈ విషయంలో కేవలం వివోఏలే కాదు సీసీ నుంచి పిడి వరకు బాధ్యత ఉంటుంది. ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. ఇష్టారాజ్యంగా వదిలేశారు. రుణాలు తీసుకోని డ్వాక్రా మహిళలకు నోటీసులు వచ్చాయి. తాము రుణం తీసుకోనప్పుడు ఎలా చెల్లిస్తామంటూ వారు ఆందోళన చేసారు. తమకు నోటీస్ ఎలా ఇచ్చారంటూ అధికారులను నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే వర్మను కలిశారు. ఆయన మీడియా సమావేశం పెట్టి పూర్తి ఆధారాలతో అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం నేరుగా సెర్ప్ పర్యవేక్షిస్తున్న మంత్రి దృష్టికి వెళ్లింది. ఆయన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని కూడా ప్రస్తావించారు.

వాస్తవాలు పరిశీలిస్తే పిఠాపురం మండలంలో గత ఐదేళ్ల ప్రభుత్వంలో ముగ్గురు ఏపిఎంలు పనిచేశారు. ఇద్దరు వేరే మండలాలకు బదిలీ కాగా ప్రస్తుతం ఓ ఏపీఎం ఇక్కడే ఉన్నారు. వర్మ మీడియా సమావేశం పెట్టడంతో ఇది పూర్తిగా ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. రుణాలు తీసుకోని మహిళలు ఆందోళనలు కూడా చేశారు. ఇంత అవినీతి జరిగినా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరమణి ఏమాత్రం పట్టించుకోలేదు. తనకు సంబంధం లేనట్టు వదిలేసారు. విజయవాడలో మంత్రి మీడియా సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ స్పందించారు. ఇన్ని గొడవలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదు, క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదంటూ డిఆర్డిఏ పిడిని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మందలించారు. దీంతో సీసీలు, వివోఏతో పాటు బ్యాంకు మేనేజర్‌పై కేసు పెట్టాలని నిర్ణయించారు. వాస్తవానికి మొత్తం సీసీలు, ముగ్గురు ఏపీఎం లు కూడా బాధ్యులే. వీరిపై పర్యవేక్షణ చేయాల్సిన డిపిఎంలు, డిఆర్డిఏ పిడి కి కూడా ఈ బాధ్యత ఉంది. కానీ అందరిని వదిలేసారు. ముగ్గురిపై మాత్రం కేసు పెట్టేందుకు నిర్ణయించారు. ఒకేసారి ముగ్గురు ఏపీఎంలను సస్పెండ్ చేస్తే శాఖ పరువు పోతుందని అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగారు. రుణాలు ఇచ్చిన బ్యాంకు మేనేజర్, ఆ గ్రూపులకు సంబంధించిన విఓఏ, ఓ సిసి ఈ ముగ్గురిని బాధ్యులు చేసి ముగ్గురిపై క్రిమినల్ కేసు పెట్టాలని డిఆర్డిఏ పిడి నిర్ణయించారు. వాస్తవానికి ఐదేళ్లలో పనిచేసిన ముగ్గురు ఏపిఎంలు కూడా దీనికి కారకులని తేలింది.

ఓ ఏపీఎం 20 గ్రూపులు, మరో ఏపీఎం 30 గ్రూపులు, మిగిలిన గ్రూపుల్లో అక్రమాలు ప్రస్తుతం పనిచేస్తున్న ఏపీఎం హయంలో జరిగాయని తెలుస్తోంది. ఇందులో ఓ ఏపిఎం కాకినాడ రూరల్‌లో పని చేసినప్పుడు కూడా పెద్ద ఎత్తున గోల్మాల్ జరిగింది. దాదాపు 80 లక్షల రూపాయల అవినీతి అక్రమాలు వెలుగు చూసాయి. మూడో కంటికి తెలియకుండా అప్పట్లో దీనిని సర్దుబాటు చేసేసారు. వైసీపీ ప్రభుత్వమే ఉండడంతో ప్రభుత్వం పరువు పోతుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా అక్కడికక్కడే సర్దుబాటు చేసేసారు. బదిలీ అయిన ఆ ఏపీఎం తిరిగి పిఠాపురం నియోజవర్గంలో మళ్లీ అవినీతికి తెర తీసారు. ఈ నేపథ్యంలో వారిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా కేవలం ముగ్గురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు పిడి నిర్ణయించడంతో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో సీసీలు, వివోఏలు కూడా తమతో ఈ పని చేయించిన ఏపిఎంలపై చర్య తీసుకొకపోతే నేరుగా ఈ విషయాన్ని కోర్టుకు తెలియజేస్తామని హెచ్చరించినట్లు సమాచారం.

ఆ ముగ్గురు ఏపిఎం లను కాపాడేందుకు కాకినాడ జిల్లా డిఆర్డిఏ కార్యాలయం మొత్తం పనిచేస్తోంది. కలెక్టర్‌కు కూడా సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టిన పిడి పై కూడా చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది. ముఖ్యంగా ఈ అవినీతి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజవర్గంలో జరిగింది. దీంతో సమన్యాయం, పారదర్శకత పాటించే పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తారా..? బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటారా..? లేక పిడి సిఫార్స్ చేసినట్లుగా ఆ ముగ్గురిపై కేసు పెట్టి వదిలేస్తారా..? అన్నది తెల్లాల్సి ఉంది. కేవలం కేసు పెట్టి వదలడమే కాదు ఈ రూ.14 కోట్లు రికవరీ చేయాలని కూడా మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వర్మ ఆధారాలతో రుజువు చేశారు. ఇప్పుడు బాల్ పవన్ కళ్యాణ్ కోర్టులో ఉంది. దీనిపై పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారు అన్నది చర్చనీయాంశంగా మారింది.

రిజిస్టర్ జయరాజు సేవలు మరువలేనివి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఆత్రేయపురం సబ్ రిజిస్టర్ జయరాజు చేసిన సేవలు మరువలేని పలువురు కొనియాడారు. గురువారం ఆత్రేయపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న సబ్ రిజిస్టర్ జయరాజును ప్రజలు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. రిజిస్టర్ చేసిన సేవలు పలువురు సిబ్బంది కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దె శ్రీరామచంద్రమూర్తి, లేఖర్లు యలమర్తి సత్తిపండు, యలమర్తి రాంబాబు, తుర దుర్గారావు, నాగేంద్ర, కడలి దుర్గారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రంపై పోలీసులు దాడి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తాడిపూడి నార్కెడిమిల్లి గ్రామాల్లోని శివారు ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బాణసంచా తయారీ కేంద్రంపై గురువారం పోలీసులు దాడులు చేశారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట ఇన్చార్జి డిఎస్పి గోవిందరావు పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో నార్కెడిమిల్లి గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో 200 తారాజువ్వలు, తాడిపూడి గ్రామంలోని ఎటువంటి అనుమతులు లేని బాణసంచా తయారీ కేంద్రంలో ఐదు కేజీల బొగ్గు పౌడర్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

దేవాదాయశాఖలో బదిలీల సిత్రాలు

– డిఆర్‌డిఏలో బదిలీల ఊసే లేదు
– కాకినాడ జిల్లాలో విఆర్ఓల బదిలీల ఫైల్‌కి మోక్షం లేదు
– బదిలీలపై అమల్లోకి నిషేధం

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియ పూర్తి చేసింది. తిరిగి ఈ నెల 22వ తేదీ నుంచి నిషేధాన్ని విధించింది. కాని పలు ప్రభుత్వ విభాగాల్లో ఇప్పటికీ బదిలీలు జరగడం లేదు. పాత తేదీలతో ఉత్తర్వులు ఇస్తూ వాటిని రోజురోజుకు మారుస్తున్నారు. దీంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. దేవాదాయశాఖలో బదిలీలు చిత్ర విచిత్రాలుగా మారాయి. 'సిత్రాలు చూడరో శివుడు శివుడా' అన్న చందాన పరిస్థితి మారిందని ఈఓలు గగ్గోలు పెడుతున్నారు. 22వ తేదీతో బదిలీల గడువు ముగిసినా ఇప్పటికీ బదిలీలు చేస్తూనే ఉన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తన నియోజవర్గ పరిధిలోని గోకవరం మండలం తండికొండ ఆలయ ఈఓగా పి.సత్యనారాయణ ను ఈయమించాలని సిఫార్సు లేఖ ఇచ్చారు. కానీ దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో అధికారులు ఆ లేఖను మార్చేశారు. పి.సత్యనారాయణ స్థానంలో వి.సత్యనారాయణను నియమించారు. వి.సత్యనారాయణను 22వ తేదీన ఇచ్చిన బదిలీ ఉత్తర్వుల్లో బదిలీచేసి పోస్టింగ్ ఇవ్వలేదు. తనకు పోస్టింగ్ ఇవ్వలేదంటూ ఆయన కమిషనర్ కార్యాలయంకు వెళ్లడంతో తండికొండ పోస్టింగ్ ఇచ్చేసారు. కానీ అక్కడ తాను సిఫార్సు చేసిన వ్యక్తికి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే సీరియస్‌గా ఉన్నారు. అదే విధంగా ఒకసారి చేసిన బదిలీలను మళ్ళీ మారుస్తూ బదిలీ ఉత్తర్వులు ఇస్తున్నారు. పాత తేదీలతో ఇంకా బదిలీలు జరిగిపోతు న్నాయి. ఇప్పటికి పది పదిహేను మందికి వారి బదిలీ స్థానాలు మార్చుతూ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు

సమాచారం. కొన్నిచోట్ల ఎమ్మెల్యేల సిఫార్సులకు పెద్ద పీట వేశారు. మరికొన్నిచోట్ల ఎమ్మెల్యేల లేఖలు చెత్తబుట్టలో పడేసారు. ఓ అదనపు కమిషనర్ పూర్తిగా బదిలీలు తన కనుసన్నల్లో చేసాడని వాదనలు వినిపిస్తున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ అసిస్టెంట్ కమిషనర్, ఈఓగా పని చేస్తున్న అల్లు దుర్గ భవానికి కాకినాడ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్‌గా అదనపు పోస్టింగ్ ఇచ్చారు. కానీ జిల్లాలో ఈఓలు, సిబ్బందికి జీతాల బిల్లు పెట్టాలంటే ఆమెకు అధికారం లేదు. ఈ పోస్టులో గ్రేడ్ వన్ ఈఓ లేదా సూపరిండెంటెంట్‌ని నియమించాలి.

ఇప్పటికే జిల్లా ఎండోమెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న సుబ్బారావు ఉన్నారు. ఆయనకు ఇక్కడ జీతాలు బిల్లు పెట్టే బాధ్యత ఉంది. కానీ ఆయనను పశ్చిమగోదావరి జిల్లా డీఈఓగా నియమించారు. ఇప్పుడు భవాని అదనపు బాధ్యతలు చేపట్టినప్పటికీ జీతాలు బిల్లులు మాత్రం సుబ్బారావు పశ్చిమగోదావరి నుంచి వచ్చి చేయాల్సి ఉంది. ఒకరికి చెక్ పవర్, మరొకరికి అధికారంగా తయారై ంది. భవాని పిఠాపురం ఈఓగా ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ కార్యాలయం ఆమెను బదిలీ చేయాలని ఆదేశించింది. దీంతో ద్రాక్షారామకు బదిలీ చేశారు. తిరిగి ఆమెను కాకినాడ జిల్లాకు అదనపు బాధ్యతలు ఇవ్వడ ంలో ఓ ప్రజాప్రతినిధి తండ్రి సిఫార్సు చేసారు అని చెబుతున్నారు. ఇక జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో ఇప్పటివరకు బదిలీల ఊసే లేదు. సీసీలు, ఏపీఎంలు, డిపిఎంలు, అదనపు పీడీ, పీడీ ఇలా ఎవరి బదిలీలు చేయలేదు. వాసవానికి డిఆర్డిఏ పిడి శ్రీరమణిని పశ్చిమగోదావరి జిల్లా బదిలీ చేస్తారని ప్రచారం జరిగింది. అసలు ఈ శాఖలో ఇంతవరకు బదిలీలు చేయలేదు.

బదిలీలు ఉంటాయా ..? ఉండవా..? అని అనుమానం వ్యక్తం అవుతోంది. అయితే బదిలీల ఫైల్ కలెక్టర్ వద్ద ఉందని చెప్తున్నారు. ఇక్కడ కూడా పాత తేదీలతోనే బదిలీ ఉత్తర్వులు రావచ్చని పలువురు సీసీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలో విఆర్వోల బదిలీల ప్రక్రియ పూర్తయింది. కానీ కాకినాడ జిల్లాలో మాత్రం ఇప్పటికీ బదిలీలపై మోక్షం రాలేదు. ప్రతిరోజు వీఆర్వోలు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇదిగో అదిగో అంటున్నారు తప్ప అసలు తమకు బదిలీలు చేస్తారా చేయరాని వారు ప్రశ్నిస్తున్నారు. అలా అని ధైర్యం చేసి డిఆర్ఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌ను అడగలేకపోతు న్నారు. ఈ ఫైల్ కలెక్టర్ వద్ద ఉందని రెవెన్యూ అధికారి ఒకరు వెల్లడించారు. మొత్తం మీద బదిలీల నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ తిరిగి బదిలీలు చేసే ప్రక్రియ ఈ మూడు శాఖల్లో చోటు చేసుకుందని దీనిపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

మిల్లర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

– ఎంపీ ఉదయ్, ఎమ్మెల్యే రాజప్ప

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : రాష్ట్రంలో సంక్షోభంలో ఉన్న రైస్ మిల్లర్లను ఆదుకొని వారి సంక్షేమానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. గురువారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాలులో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన వల్లూరి సూర్యప్రకాశరావు (సూరిబాబు)కు అభినందన సభను ఏర్పాటు చేశారు.

ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్, చినరాజప్పలు మాట్లాడుతూ తమ కూటమి మిల్లర్లకు నిరంతరం సహాయం పడుతుందన్నారు. గతంలో చిన్న రైస్ మిల్లు చాలా ఇబ్బందులు పడ్డాయని అది తమకు తెలియడంతో ఈసారి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరికీ సమానంగా ధాన్యం అందిస్తామని చెప్పారు. రైస్ మిల్లర్లు గడిచిన నాలుగేళ్లలో చాలా సంక్షోభం ఎదుర్కొన్నాయని ఈసారి కూటమి ప్రభుత్వంలో ఆ సమస్యకు ముగింపు పలుకుతుందన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉదయ్, రాజప్పలు చెప్పారు. అనంతరం రైస్ మిల్లర్లు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎన్నికైన సూరిబాబును రైస్ మిల్లర్లు, అతని అభిమానులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నున్న రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, రాష్ట్ర మిల్లర్ అసోసియేషన్ ట్రెజరర్ నాయుడు, ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి మిల్లర్లు తదితరులు హాజరయ్యారు.

వరద బాధితులకు రూ.17.25 లక్షలు విడుదల

– తహశీల్దార్ వెంకటలక్ష్మీ

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్: పెద్దాపురం మండల ంలో ఇటీవల వరదల కారణంగా ఆస్థులు నష్టపోయిన 109 కుటుంబాలకు సంబంధించి ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పూర్తిగా, పాక్షికంగా దెబ్బ తిన్న గృహాలు, మూడు రోజులకు పైగా నీట మునిగిన ఇళ్ళకు సంబంధించి ఈ నష్ట పరిహారం లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. దీనిలో భాగంగా మండలంలో మర్లావ, కాండ్రకోట, ఉలిమేశ్వరం, కట్టమూరు గ్రామాలలో 53 కచ్చా ఇల్లు (ఒక్కొ ఇంటికి రూ.15వేలు), 36 పక్కా ఇళ్ళు (ఒక్కొ ఇంటికి రూ.17,500వేలు), 15 గుడిసెలు (ఒక్కొ గుడిసెకు రూ.19వేలు), 5 పశువుల పాకలు (ఒక్కో పాకకు రూ.3వేలు) జమ అయినట్లు తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు.

వైన్ షాపుల వేలంపాటలో గీత కులాలకు 10% రిజర్వేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

– జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్

పెరవలి, మేజర్ న్యూస్ : వైన్ షాపుల వేలంపాటలో గీత కులాలకు 10% రిజర్వేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని రాష్ట్ర గీత పారిశ్రామిక ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ సంఘం ఉపాధ్యక్షుడు జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్ అన్నారు. సెప్టెంబర్ 26వ తేదీ గురువారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూఈ ఆధునిక రంగంలో కళ్ళుగీత చేసే సోదరులు తగ్గినందున రాబోయే కాలంలో ఈ రిజర్వేషన్ని 50% చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేలంపాట ఫీజు 2 లక్షలు పూర్తిగా మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల వారీగా మరియు పట్టణాల్లో గీత కులాల సంఘీయులు కమిటీలు వేసుకొని, వేలంపాటలో గీత కులాల సంఘీయులు ఈ 10% రిజర్వేషన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తమ సంఘస్తు లను ఆయన కోరారు. ఇతర వర్ణాలు ఎవరిని భాగస్వాములుగా చేర్చుకోరాదు అన్నారు. ప్రతి గ్రామం పట్టణం మండలం నియోజకవర్గ స్థాయిలో పార్టీలకు అతీతంగా గీత కుల సంఘాలు ఈ రిజర్వేషన్ విధానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని వ్యాఖ్యా నించారు. ఇందులో సంఘీయులకు ఎటువంటి సమస్య ఎదురైనా దానిని సంఘ పెద్దలు మరియు మండల, జిల్లా కమిటీల దగ్గరికి తీసుకొస్తే దానికి తగ్గ మార్గనిర్దేశం చేస్తాము అని రాష్ట్ర గీత పారిశ్రామిక ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ సంఘం ఉపాధ్యక్షుడు జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్ అన్నారు.

డా.ఉమర్ ఆలీషాచే "నా మొక్క నా శ్వాస"

పిఠాపురం,మేజర్న్యూస్ : "నా మొక్క నా శ్వాస" కార్యక్రమం ద్వారా పిఠాపురం పట్టణాన్ని నందనవనంగా మార్చి, అనారోగ్యాలు తొలగించుకోమని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అనుగ్రహ భాషణ చేశారు. గురువారం ఉదయం పిఠాపురం రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైల్వే స్టేషన్ మాస్టర్ పి.నాగబాబు అధ్యక్షత వహించగా, శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు, రీజనల్ బయో డైవర్సిటీ కోఆడినేటర్ సత్య ప్రసాద్, రైల్వే యూనియన్ చైర్మన్ టి.ఈశ్వరరావు, పి.వి.బి.జనార్ధనరావు, డా.ఉమర్ ఆలీషా సోదరుడు అహ్మద్ ఆలీషా అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యంను కాపాడాలని మరియు అనేక ఆనారోగ్యసమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతీఒక్కరూ మూడు మొక్కలు నాటి బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపంగా మొక్కలు పెంచి, పిఠాపురం పట్టణాన్ని హరితవనంగా చేసి, స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. మొక్కలు నాటడంద్వారాఆత్మీయ,స్నేహాభావం మనందరికి కలుగుతుందని, ప్రతీ రోజు మొక్క సంరక్షణ చూసుకోవాలని పిస్తుందన్నారు. మన పూర్వీకులు మొక్కలను నాటడానికి అధిక ప్రధాన్యత ఇచ్చేవారని కనుకనే నేడు భారీ వృక్షాలను మనం చూస్తున్నామని గుర్తుచేసారు. మున్సిపల్ కమిషనర్ కనకరావు మాట్లాడుతూ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, డివిజన్ ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ లో పిఠాపురం పురపాలక సంఘం మొక్కలకు రక్షణగా ట్రీ గార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్టేషన్ మాస్టర్ నాగబాబు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆవరణ అంతా హరితవనంగా తీర్చి దిద్దుటకు సంకల్పించిన పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఆధ్యాత్మిక ఋషిగా పేరొందిన స్వామిజీ ఆధ్వర్యంలో ఇటువంటి నామొక్క నాశ్వాస కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం వల్ల అటు ప్రజలకు యిటు ప్రయాణీకులకు ఎంతో మేలు చేస్తున్నారని, ఈ ప్రాజెక్టు విజయంతానికి ప్రతీ ఒక్కరూ తప్పక కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, కౌన్సిలర్ నగేష్, శివరామకృష్ణ, ఎన్.టి.వి.ప్రసాద వర్మ, అశోక్ పాల్గొన్నారు.

'అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ & మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసస్" అంశంపై మూడురోజుల వర్క్‌షాప్

కాకినాడ, మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు ఏఐసిటిఈ ప్రాయోజితంతో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ & మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసస్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్ గురువారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రెక్టార్ ప్రొ.కెవి.రమణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, రీసోర్స్‌పర్సన్‌గా హైదరాబాద్‌లోనిడిఆర్‌డిఓమాజీడైరెక్టర్ డా.ఎస్.సాయి కుమార్‌లు విచ్చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.లింగరాజు వర్క్‌షాప్‌కు అధ్యక్షత వహించగా డా.వి.జయప్రసాద్ కో-ఆర్డినేటర్‌గాను, డా.వి.కళ్యాణ మనోహర్ కో-కోఆర్డినేటర్‌గాను వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.కె.వి.రమణ మాట్లాడుతూ భారతీయ భాషలకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకుగాను ప్రాంతీయ భాషలలో ఏఐసిటిఈ సహకారంతో వర్క్‌షాప్‌లు నిర్వహించడం అభినందనీయ మన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని అధ్యాపకులకు, రీసెర్చ్ స్కాలర్లకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇటువంటి వర్క్‌షాప్‌లను నిర్వహించాలన్నారు. మెటీరియల్స్ రంగంలో సిలికాన్, జెర్మేనియంలు రెండూ ప్రపంచాన్ని సాంకేతికంగా శాసిస్తున్నాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మెటీరియల్స్ రంగంలో అనేక అప్లికేషన్‌లు రూపొందించేందుకు అవకాశం ఉందని, వాటిని సద్వినియోగపర్చుకుని ముందడుగు వేయాలన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని పరికరాలపై మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్‌లను ప్రత్యక్షంగా వివరించడంతో విద్యార్థులకు పూర్తి కలుగుతుందన్నారు. ప్రస్తుత సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఇంజనీరింగ్‌లోను మరియు వైద్య రంగంలోను మెటీరియల్స్ యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగిందన్నారు. రీసోర్స్‌పర్సన్‌లు అందించే విలువైన సమాచారాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ ఇక్కడి లేబొరేటరీలలోని అధునాతన పరికరాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగపర్చుకునేలా మరిన్ని వర్క్‌షాప్‌లు ఏర్పాటుచేయాలన్నారు. రీసోర్స్‌పర్సన్ డా.ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా సంబంధిత సబ్జెక్ట్‌లలో నిష్ణాతులుగా మారడం ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన బోధనను అందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, రీసోర్స్‌పర్సన్‌లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఛార్జింగ్ పాయింట్‌ల ఇన్‌స్టాలేషన్‌తో ఈవీ వాహనదారులకు మేలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్న చార్జింగ్ పాయింట్లతో ఈవీ వాహనదారులకు ఉపయుక్తంగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ అనంత్ ముఖేష్ అంబానీ, బీపీ సీఈఓ ముర్రే ఆచిన్‌క్లోస్ ఆయా సంస్థల ఇంధనాలు మొబిలిటీ జాయింట్ వెంచర్ అయిన జియో, బీపీ యొక్క 500వ పల్స్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈవి ఛార్జింగ్ స్టేషన్‌ల నెట్‌వర్క్‌ను వేగవంతమైన వేగంతో విస్తరించిందన్నారు. కేవలం ఒక సంవత్సరంలోనే 1,300 నుండి 5,000 వరకు పెరిగిందని, దాని ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌లో 95 శాతం ఫాస్ట్‌చార్జింగ్ స్టేషన్‌లతో కూడినదన్నారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌గా స్థాపనకు సాటిలేని పరిశ్రమ-ప్రధాన సమయమైన 96 శాతంతో హైస్పీడ్ ఎలక్ట్రాన్‌లను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. మాల్స్, పబ్లిక్ పార్కింగ్, కార్పొరేట్ పార్క్‌లు, హోటళ్లు మరియు వంటి ప్రదేశాలలో సమర్థవంతమైన మరియు శీఘ్ర ఛార్జింగ్ అనుభవాన్ని అందించడానికి వీలు కల్పించే ఏకైక సివిపిల మద్దతుతో టాప్-రేటెడ్ 480 కె డబ్ల్యూ ఛార్జర్‌లను అమలు చేయడంలో జియో బిపి పరిశ్రమలో మొదటిదన్నారు. సౌకర్యాలు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఛార్జింగ్ మౌలిక సదుపాయాల ద్వారా శ్రేణి ఆందోళనను తగ్గించడం ద్వారా డిసి ఫాస్ట్ ఛార్జర్‌లతో ఛార్జింగ్ సమయాన్ని తగ్గించడం ద్వారా అత్యాధునిక జియో బిపి పల్స్ ఛార్జింగ్ యాప్ ద్వారా అతుకులులేని ఛార్జింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా, వేగవంతం చేయడంలో పోల్ పొజిషన్‌ను ఆక్రమించిందని చెప్పారు.

రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి తీరు పట్ల తీవ్ర మనస్థాపం వ్యక్తం చేస్తున్న జమాల్ ఖాన్

కూనవరం, మేజర్ న్యూస్ : విలీన మండలాలలో గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు జెకె ట్రస్ట్ ద్వారా అనేక సేవలందించిన జబల్ ఖాన్ గత వరదలకు ఈ ప్రాంతంలో అనేక గ్రామాలలో ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులు సమకూర్చి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందారు. గత ప్రభుత్వాలు ఆయుర్వేద వైద్యులైన జమాల్ ఖాన్ వైసీపీ ప్రభుత్వం స్థానిక నాయకత్వం కొన్ని ఇబ్బందులు గురిచేసిందని భావనతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం గ్రామ గ్రామంలో ప్రచార చేసి చంద్రబాబు ముఖ్యమంత్రిగా చూడాలని సభల్లో తన ఉపన్యాసాలతో గిరిజన యాస భాషతో మెప్పించి తెలుగుదేశం అభ్యర్థి విజయానికి తీవ్ర కృషి చేసిన వ్యక్తి, ఇటీవల వరదల సమయంలో వరద బాధితులకు ఆహారం నిత్యవసర వస్తువులు అదేవిధంగా విజయవాడ వరద బాధితులకు తన వంతు సహాయంగా పది లక్షల రూపాయలు విలువ చేసే వస్తువులు పంపిణీ చేశారు చింతూరు శబరి విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించవలసిందిగా ఎమ్మెల్యే శిరీష కోరగా ఆమె స్పందించకుండా వెళ్లిపోవటంతో సన్నిహితుల వద్ద జమాల్ ఖాన్ ఆవేదన వ్యక్తపరిచారు పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది వీలైన మండలాల్లో జమాల్ ఖాన్ ట్రస్టు ద్వారా చనిపోయిన కుటుంబాలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు మంచినీటి కోసం చేతి పంపులు ఇల్లు కట్టుకోలేని వారికి రేకులు సిమెంట్ బస్తాల సరఫరా చేయటం జరుగుతుంది ఏ సమస్య అయినా తెలియపరిస్తే ఆయన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవడం జరుగుతుంది ఎప్పటిలాగే భవిష్యత్తులో కూడా ఈ ప్రాంత ప్రజలకు జమాల్ ఖాన్ సహకారాలు కావాలని కోరుతున్నారు.

ఇంటర్ మార్క్స్ లిస్ట్ పోయింది

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన గుత్తుల జగదీష్ S/o గుత్తుల రూప వెంకటేశ్వరరావు, ఇంటర్ మార్క్స్ లిస్ట్ ప్రయాణంలో పోయినది. ఇది దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

గుత్తుల జగదీష్ S/o రూప వెంకటేశ్వరరావు, ఖండవల్లి. ఫోన్ : 8019321402

దస్తావేజులు పోయినవి

యల్లజనులకు తెలియజేయునది ఏమనగా సర్వవరం గ్రామానికి చెందిన కొంచ వీరాస్వామి, తండ్రి రామకృష్ణ అను నేను 29-6-24 ఉదయం 10 గంటలకు కిర్లంపూడి మండలం ముక్కోలు గ్రామ శివారు (సర్వే నెం.487-2హెచ్, 487-3) మూడు ఎకరాల భూమి తాలూకా ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకునే నిమిత్తం నా మోటారు సైకిల్‌పై తీసుకొని వెళుతుండగా కిర్లంపూడి గ్రామ శివారుకి వచ్చేసరికి కనిపించలేదు. మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఈ ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయవలసినదిగా కోరుచున్నాను. తీసుకువచ్చి ఇచ్చినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.

కొంచ వీరాస్వామి, తండ్రి : కొంచ రామకృష్ణ
డోరు నెం. 5-186/బి, ఇందిరాగాంధీ విగ్రహం వీధి, అవంతినగర్, సర్వవరం, ఎపిఎస్‌పి క్యాంప్, కాకినాడ రూరల్ - 533005 ఫోన్ 9010111113

ఎటపాక సీఐను మర్యాద పూర్వకంగా కలిసిన మువ్వా శ్రీనివాస్

ఎటపాక,మేజర్న్యూస్ : అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తన బృందంతో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక సీఐ యం కన్నప్ప రాజు ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి,పుష్ప గుచ్చం అధించి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పేకాట, కోండి పందెలు లాంటివాటిని అరికట్టాలని, ఇలా మండలంలో వున్నా సమస్యలను ఆయనకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోదేటి రవి కుమార్, టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు, ఊకె ముత్తయ్య, పెద్దినేని వెంకటేశ్వర్లు, బడారి భద్రరావు, సత్యనారాయణ, రమేష్, అనుగోజ్ మురళి, మువ్వా రాము, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి భారీ అన్నదానం - పాల్గొన్న భక్తులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామి ఆలయం ముందు గుడి వీధి గణపతి నవరాత్రులు అత్యంత ఘనంగా కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం గ్రామ ప్రజలు, కమిటి సభ్యుల సహకారంతో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానంలో గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లక్కరాజు రామకృష్ణ, అడబాల వెంకన్న, కోల గోవిందరాజులు, గంతకాయల నాగయ్య, మరోతి లోవరాజు, లక్కరాజు మునీంద్ర, దుంపలపూడి తమ్మిరాజు, జట్ల కొండలరావు, ద్వారంపూడి వీరబాబు, కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కింద రహదారుల,
డ్రైనేజీ నిర్మాణ పనులు పరిపాలన ఆమోదం ఉత్తర్వులు జారీ చెయ్యాలి

- మినీ గోకులం చెంది జిల్లాకి కేటాయించిన 675 లక్ష్యాలు మేరకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చెయ్యాలి

- డిసెంబర్ నాటికి లక్ష్యాలను సాధించడంలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

- కలెక్టరు పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ పనులతో సమాంతరంగా డ్రెయినేజీ పనులు చేపట్టి డిసెంబర్ చివరి నాటికి పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పశుసంవర్ధక శాఖ అధికారులతో ఇంజనీరింగ్ పనుల పురోగతిపై కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 రోజుల అభివృద్ధి ప్రణాళిక ప్రకారం శాఖల వారీగా లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల పనితీరు తో పాటుగా రానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు సిద్ధంగా ఉండాలన్నారు. ఉపాధిహామీ పథకం కింద ప్రతి నియోజకవర్గ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం వాటికి అనుబంధంగా డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉందని ఆమేరకు గుర్తించిన పనులకు సంబంధించి సోమ వారం నాటికి పరిపాలన పరమైన ఆమోద పుత్రులు జారీ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ప్రాధాన్యత పనుల నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆమేరకు డిమాండ్ కు అనుసరించి ఇండెంట్ పంపాలని కలెక్టర్ తెలిపారు. పరిపాలన ఆమోదం, తదితర ఉత్తర ప్రత్యుత్తరాలు ఈఆఫీసుద్వారా నిర్వహించా లని ఉంటుందన్నారు. ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులతో గుర్తించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలుగా అనుగుణంగా సిద్ధం చేయాల్సి ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు చేపట్టే రహదారి నిర్మాణ పనులలో భాగంగా డబ్ల్యూ బిఎం (వాటర్ బౌండ్ మకాడమ్) రహదారులు, బిట్‌రోడ్లు పనులను చేపట్టడం పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణంగా చేపట్టే సిసి రోడ్లు నిర్మాణంతో అనుబంధంగా డ్రైనేజీ పనులను చేపట్టాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అనుకూలంగా ఉండే విధంగా స్థానికంగా హౌస్ ఓల్డ్ సోప్ పిట్స్, గ్రామంలో సోప్ పిట్స్ నిర్మాణం చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో చేపట్టే పనుల విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఆయా పనులకు పరిపాలన ఆమోదం ఇవ్వడంతో పాటు పనులను చేపట్టి ప్రారంభించాల్సి ఉందన్నారు.

ఉద్దేశించిన లక్ష్యాలకు సంబంధించి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన పనులను సమాంతరంగా ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందన్నారు. జిల్లాకు మినీ గోకులం కింద 675 యూనిట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. డెల్టాప్రాంతంలో మండలానికి 50,మెట్ట ప్రాంతంలో మండలాలకు 25 చొప్పున మీని గోకులం నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి లబ్దిదారులకు చెందిన దరఖాస్తులను పరిశీలించి ఆమోదం ఇవ్వడంతో పాటు సమాంతరంగా పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఇంచార్జ్‌జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఈ-ఎండి ఆలీ ముల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.గిరి, జిల్లా పశు సంవర్ధక అధికారి టి శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రాంగణంలో "జాబ్ మేళా"

రాజానగరం,మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను చేపడుతున్న " జాబ్ మేళా"లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరం ఎంపిడిఓకార్యాలయంలో ప్రాంగణంలో "జాబ్‌మేళా"ను గురువారం నిర్వహించడం జరిగిందని అభివృద్ధి సంస్థ అధికారి గంటా సుధాకర్ మరియు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్‌లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్‌మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 3కంపెనీలు పాల్గొన్నాయని 64 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 23 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరీష్ చంద్ర ప్రసాద్ ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్,ఏడీ యస్ డీ ఓ పెరుమాళ్, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ గణేష్,స్కిల్‌డెవలప్మెంట్-జిల్లాప్లేస్మెంట్‌ఆఫీసర్ ప్రియ పాల్గొన్నారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు సెప్టెంబర్ 26వ తేదీ గురువారం స్వామివారి హుండీలు తీపర్రు గ్రూపు దేవాలయంవంల కార్యనిర్వహణాధికారి ఎంవి రామయ్య పర్యవేక్షణలో గ్రామస్తులు, భక్తులు ,శ్రీవారి సేవకులచే లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో 26 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ 1,53,576 లు అన్నదాన హుండీ ద్వారా రూ 3,205 లు వెరసి రూ 1,56,781 లు ఆదాయం సమకూరినది అని వెంకన్న ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో విదేశీ కరెన్సీ, వెండి, బంగారము వచ్చి ఉండలేదు అని కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు ఆలయ సిబ్బంది గ్రామస్తులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

"ఇది మంచి ప్రభుత్వం"

- విజన్ 2047 నాటికి రాజమండ్రి దేశంలోనే అగ్రగామి నగరంగా నిలుపుదాం

- ప్రజా ప్రతినిధుల సమక్షంలోనే నగర అభివృద్ధి కార్యక్రమాలు చేపతాం

- రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులు పాలనలో

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తాం - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులు పాలనలో ప్రజా ప్రయోజనాలు కోరుతూ అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకే వివరించడమే వివరించడమే లక్ష్యమని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. గురువారం స్థానిక బుల్లినేని హాస్పిటల్ తాడి తోటలో 7,8,13,14,15 డివిజన్లలో నిర్వహించిన ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రములో శాసనసభ్యులు ఆదిరెడ్డి ప్రజా నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునింది విధంగా ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అధికారులకు అందించడం జరిగిందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వం తరపున లబ్ధి చెందే ఎటువంటి సంక్షేమ కార్యక్రమం అయినప్పటికీ ప్రజలకు అందే విధంగా చేయాలని తెలియజేశారు. ఈ వంద రోజుల్లో చేపట్టినటువంటి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయాలన్నదే ప్రధాన లక్ష్యమనే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. గడచిన వంద రోజులు కాలంలో ప్రభుత్వం పింఛన్లు పెంపు, అన్నదాత బకాయి చెల్లింపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, అన్న క్యాంటీన్,పంచాయతీ నిధులు కేటాయించుట, మెగా డీఎస్సీ, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో వారు చేసినటువంటి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసే క్రమంలో వివిధ అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలకు ఎటువంటి సమస్య ఏదైనాప్పటికీ ప్రభుత్వం వారి అందుబాటులోనే ఉందని తెలియజేశారు. ఏవిధమైన ఇబ్బంది వచ్చినప్పటికీ వాటిని పరిష్కరించే దిశగా సత్వర తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమానికి హాజరైనటువంటి అడిషనల్ కమిషనర్,పి.ఎం.సత్యవేణి, స్థానిక నాయకులు కె.నవీన్, వేణుగోపాల్, ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకరపర్రు హైస్కూల్ విద్యార్థులు

పెరవలి,మేజర్న్యూస్ : పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలోని ఎస్ వివిస్ జెడ్పి హై స్కూల్ విద్యార్థులు పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఈత పోటీల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. అక్టోబర్ 10వ తారీఖున పల్నాడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వాతాడి ధన తేజ 200 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ అండర్ 17లో, సానబోయిన జితేంద్ర వెంకట మహేష్ 50 మీటర్ల ఫ్రీ స్టైల్ అండర్ 17లో,పాడి యశ్వంత్ వెంకట్ 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ అండర్ 14లో పోటీల్లో పాల్గొంటారని పిడి సుందరజేమ్స్ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.జిల్లాస్థాయికి నిడదవోలులో జరిగిన నియోజకవర్గ నియోజకవర్గం నుండి పాఠశాల విద్యార్థులు పల్లెటి నికిత కోకో, కబడ్డీ పోటీలకు సిహెచ్ విజయలక్ష్మి, జీ నాగశ్రీ కబడి అండర్ 17 కోకో పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. ఎస్ స్వాతి, డిస్ట్రిక్ట్ జి కోమలి శ్రీవల్లి, డి గజలక్ష్మి , ఎస్ గాయత్రి అండర్ 14 కోకో కు జిల్లా స్థాయిలో ఎంపికై పోటీల్లోపాల్గొంటారని పిడిసుందర్‌జేమ్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రామచంద్రరావులు తెలియజేశారు.

హామీల అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం-ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన పి. గన్నవరం మండలంలోని పోతవరం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ వడలి కొండయ్య, మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, తహసిల్దార్ పల్లవి, ఎంపిడిఓ భారతి, ఎంపిటిసి పులపర్తి రాజారావు, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు షేక్ సుభాన్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, నాయకులు సాదనాల జేడి, తోలేటి సత్తిబాబు, యర్రంశెట్టి సాయిబాబు, సంసాని పెద్దిరాజు, ఆదిమూలం సూర్యనారాయణ, షేక్ దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యంతో ఇథనాల్

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కూటమి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటుందో...తమ దందా కొనసాగించడానికి బియ్యం మాఫియా అంతకన్నా ఎక్కువే ప్రయత్నిస్తోంది. ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుకుతూ దర్జాగా అక్రమ దందా సాగిస్తోంది. తాజాగా కొందరు అధికారుల కళ్ళు గప్పి... కొందరు అధికారులకు లక్షల్లో మామూళ్ళు ముట్టజెప్పి రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి చినబ్రహ్మదేవంలోని లిక్కర్ కంపెనీకి దళారుల వ్యవస్థ ద్వారా కేజీ రూ.28కి అమ్ముతూ కోట్ల సొమ్ము చేసుకుంటున్నారు.

బియ్యం స్మగ్లర్లు చట్టానికి చిక్కకుండా ఎప్పటికప్పుడు కొత్త దారులు వెతుకుతున్నారు. ముఖ్యంగా పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంతో సొమ్ము చేసుకోవడానికి అలవాటు పడ్డ కొందరు తమ దందాతో కొత్తదారులు వెతుకుతూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు రవాణా చేయాలంటే అనేక సమస్యలు ఎదురవుతాయి. ఎక్కడో ఒకచోట లీకై లారీలకు లారీలు సీజ్ అవుతున్న నేపథ్యంలో స్మగ్లర్ బియ్యాన్ని నూకలుగా మార్చి కొత్తదంగా మొదలుపెట్టారు. కేబీకే బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ దళారులు ద్వారా రూ 28 కి కేజీ నూకల బియ్యం అధిక ధరకు కొనుగోలు చేస్తుండడంతో మిల్లర్లు, బియ్యం డాన్లు కొత్త దారి వెతుకుతున్నారు.

నూకలుగా మార్చి...బియ్యం మాఫియా రేషన్ కార్డు దారులకు కిలోకు రూ 10 నుంచి 12 చొప్పున ఇస్తూ రేషన్ బియ్యం సేకరిస్తుంది. అనంతరం రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి నూకలుగా మారుస్తున్నారు. నూకలను బస్తాల్లో నింపి ఏదో ఒక రైస్ మిల్ పేరుతో దర్జాగా పెద్దాపురం నియోజవర్గంలోని చిన్నబ్రమదేవం గ్రామంలో గల కే బి కే బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ లిక్కర్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు. రేషన్ బియ్యం అమ్మడానికి ఎందరినో మేనేజ్ చేయాల్సిన రావడం అంత చేసిన ఎక్కడో ఒక చోట చిక్కుతుండడంతో ఏ ఇబ్బంది లేకుండా నూక దందా మొదలుపెట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 300 రైస్ మిల్లులకు పైగా ఈ దందా యదేచ్ఛగా జరుపుతున్నారు. నూకలకు సంబంధించి అన్ని పత్రాలను వెంట తీసుకుని వెళ్లడంతో ఎవరో ఆపడం లేదు.

నూకల్లో ఫోర్టిఫైడ్ బియ్యం..పోషకాహార లోప సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాల సమ్మేళిత బియ్యాన్ని సైతం అక్రమార్కులు వదలడం లేదు. పేదల బియ్యం లో ఫోర్టిఫైడ్ బియ్యం ఒక శాతం కలపడంతో నూకలుగా మారిన పేదల బియ్యం లో కూడా ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటున్నాయి. విజిలెన్స్ అధికారులు, పౌర సరఫరాల అధికారులు మామూళ్ల మత్తులో జోగడంతో వీటిని కనుగొనడం లేదు.

దళారులదే రిస్క్...ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఏ రైస్ మిల్లు నుంచి నూకల లోడు బయలుదేరిన చిన్న బ్రాహ్మ దేవం లిక్కర్ ఫ్యాక్టరీ లోకి లారీ వెళ్లిన తరువాతే దళారులు డబ్బులు ఇస్తారు. అప్పటివరకు రిస్క్ అంత ఆ మిల్లర్దే. దీంతో దళారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోంది. నూకల ప్రతి బస్తాలను ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటున్నాయి.

ఇంత బహిరంగంగా రేషన్ మాఫియా దందా సాగిస్తున్న మామూళ్ల మత్తు అధికారులకు వదలక పోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచిన జాయింట్ కలెక్టర్ రాహుల్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్, ఉమ్మడి గోదావరి జిల్లాల విజిలెన్స్ ఎస్పి సుబ్బారెడ్డిలు ఈ లిక్కర్ రేషన్ దందాలో ఏ రకంగా చర్యలు చేపట్టారు వేచి చూద్దాం.

రేపాక ఆశ్రమ పాఠశాలలో సంక్షేమ అధికారి సందర్శన -కె.సుజాత

కూనవరం,మేజర్న్యూస్ : కూనవరంమండలంలోని ఆశ్రమ పాఠశాలలో సహాయక గిరిజన సంక్షేమ అధికారి శ్రీమతి కె.సుజాత గారు ఈరోజుమండలంలోని నర్సింగపేట ఆశ్రమ బాలికల హైస్కూల్‌లో ముందుగా సందర్శించడం జరిగింది.ఆనంతరం రేపాక ఆశ్రమ బాలురు హైస్కూల్ విజిటింగ్ వచ్చిన సందర్భంగా ఆ పాఠశాలలో స్టోర్ రూం మరియు కిచెన్ రూమ్, తరగతి గదులు సందర్శించడం జరిగింది.సందర్శనలో భాగంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లు మరియు స్టోర్ రూంలోని అన్ని రకాల ఆహార పదార్థాలను పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది.అలాగే పాఠశాల విద్యార్థులను ఏమైనా ఆరోగ్యం సమస్యలు ఉన్నాయా? లేదా! అని అడిగి తెలుసుకోవడం జరిగింది,అలాగే ఈ సీజన్లో అనేక రకాలుగా జబ్బులు దోమ కాటు వల్లన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గూన్య జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని కావున పాఠశాల సిబ్బంది విద్యార్థుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

మెప్మా సౌజన్యముతో మహిళా సంఘాల చేతి వృత్తుల స్టాల్స్

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : మహిళలు అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందాలని నగర పంచాయతీ తెలుగుదేశం నాయకులు బొదిరెడ్డి గోపి అన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో మెప్మా సౌజన్యంతో మహిళాసంఘాలు గురువారంఏర్పాటుచేసిన చేతివృత్తుల స్టాల్స్‌ను స్థానిక నేతలు సందర్శించారు.

ఈ సందర్భంగా అర్బన్ ప్రాంతంలో గల మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి గోపి మాట్లాడుతూ మహిళలుఅన్ని రంగాలలోనూ ముందుండాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు మూది నారాయణస్వామి ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్ జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు, కోణాల వెంకటరమణ, ఎండబడి నాగబాబు, మెప్మా టి ఎం సి సాయికుమార్, సిఓలు, ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పాలకొల్లు,మేజర్ న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలొ గల ఆగర్రు సచివాలయం హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో,స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత పై. విద్యార్థినులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సాక గంగరత్నం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి మహేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో మెలగాలనీ. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తు. అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.మంగ పోషకాహారముపై అవగాహన కల్పించారు. పంచా యతీ కార్యదర్శి ఆనంద్ బాబు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ ఏ.ఎస్.ఐ సత్యనారాయణమూర్తి. మహిళా పోలీస్ మీరా. హెల్త్ సూపర్వైజర్ డి. కమల. హై స్కూల్ హెడ్మాస్టర్ గిరిబాబు మరియు స్కూల్ సిబ్బంది. హెల్త్ అసిస్టెంట్ లు మధు కుమార్. ప్రసాద్. యేసునాదం.ఎం ఎల్ హెచ్ పి రాజశ్రీ. ఏఎన్ఎం మరియమ్మ. డ్వాక్రా లీడర్ మంగాయమ్మ. ఆశా కార్యకర్తలు బేబీ సరోజినీ. లక్ష్మీ. నిర్మలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శలు,సమీక్షలతో అప్పడా మాజీ వైస్ చైర్మన్ రఘురాం

పెండపాడు,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలంలో మీనవల్లూరు, చింతపల్లి గ్రామాల్లోని నాయకులతో ప్రజలతో మమేకమై పలు అంశాలపై అప్పడా మాజీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం సమీక్షలు నిర్వహించారు. ప్రస్తుత రాజకీయాలు,పాలనా పరిస్థితులు, వందరోజుల పాలనపై వివిధ అంశాలపై విశ్లేషణ చేశారు. తగనంతరం వారందరికీ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని రానున్న కాలంలో అధికారం కైవసం చేసుకోవడం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని అప్పటివరకు కొంత సంయమనంతో మెలగాలని సూచించారు. ముందుగా చింతపల్లి శ్రీను తల్లి అకాల మరణానికి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వడ్డీ రఘురాం నాయుడుతోపాటు పెంటపాడు మండల నాయకులు అంజిరెడ్డి లింగమూర్తి జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు ఎంపీపీ పనుకుమాటి శేషులత సర్పంచ్ లక్ష్మణ్ రావు గాంధీ సుబ్బారావు సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గత గవర్నమెంట్‌లో మంజూరు అయిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల ఎంపీడీఓ కార్యాలయం నందు మండల స్పెషల్ అధికారి మురళి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి అవస యోజన గ్రామీన్ 2021-22 సీమ్ మరియు పాత సెంటర్ గర్నమెంట్ సీమ్ నందు మంజు అయన ఇల్లులను 2025 మార్చ్ 31వ తేదీ లోపు పూర్తి చేయాలి అని మరియు "మన ఇల్లు - మన గౌరవం" అనే కార్యక్రమం ద్వారా పంచాయతీ లెవెల్‌లో నిర్వహించవలసిందిగా మండల సెక్రటరీలకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండల స్పెషల్ ఆఫీసర్ జి.మురళీ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీడబ్ల్యూ) వివరించడం జరిగినది. ఈ స్కీం నందు మంజూరైన ఇల్లులకు 2025 మార్చి 31వ తేదీ వరకు మాత్రమే గవర్నమెంట్ నుంచి బిల్లులు వస్తాయని స్పష్టంగా వివరించడం జరిగింది. ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్పెషలాఫీసర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఏఈ హౌసింగ్ మరియు ఏపీవో, మండల పంచాయతీ సెక్రెటరీలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల

30న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వర్కర్లు, ఉద్యోగులు ధర్నా

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సమాన పనికి సమాన వేతనం మినిమం టైమ్‌స్కేల్ రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 30వ తేదిన దేశవ్యాప్తంగా జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పెద్దాపురం మండల కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖలో అన్ని విభాగాలలో ఉన్న ఉద్యోగులు, వర్కర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కరపత్రాలను మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్, ఐసిడిఎస్, ఉపాధి హామీ, ట్రెజరీ, ఆర్డీఓ, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్, వడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'పాలంబడి'లో గిరిజన రైతులకు సూచనలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం డి.వెలమలకోట గ్రామంలో వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి కుంజం నందిని రైతులకు సాగుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 100 లీటర్లు జిల్లేడు ద్రావణం తయారు చేసి, ప్రకృతి వ్యవసాయంలో రైతులకు చూపించడం జరిగింది. దీనివల్ల పొటాష్, సూక్ష్మ పోషకాలు ఏర్పడి పంట ఎదుగుదలకు, గింజ బరువు, నాణ్యత పెరుగుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఐసిఆర్‌పి లు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో 'పివిటిజీ'లు అభివృద్ధికి సంక్షేమ పథకాలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని పివిటిజీ గిరిజనులు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ఇన్ చార్జి ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డిఎన్‌వి రమణ మాట్లాడుతూ రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశాలు మేరకు అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని ఏజెన్సీలో పివిటీజిల గ్రామాలు అభివృద్ధి చేయుటకు పీఎం జన్ మన్ పథకం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 11 రకాల పథకాలు గృహాలు, త్రాగునీరు, రహదారులు, కరెంటు, విద్య, వైద్య సేవలు, నెట్వర్క్ సౌకర్యం, వీడివీకె అభివృద్ధి చేయడం, అంగన్వాడి కేంద్రాలు పీఎం జన్మన్ కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన వివిధ శాఖల ద్వారా పివి టీజీల అభివృద్ధి కార్యక్రమాలు ఢిల్లీ నుండి ప్రధాన మంత్రి ప్రారంభం కానున్న సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయానికి మండలానికి పదిమంది చొప్పున పివిటిజి లను తీసుకురావాలని ఆయన తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన జరిగే కార్యక్రమానికి ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, పివిటీజీ లకు హెల్త్‌కార్డులు ఏర్పాటు చేయాలని, గిరిజన కొమ్ము డాన్స్ నృత్యాలు ఏర్పాటు చేయాలని, రంపచోడవరం దగ్గరలో ఉన్న విద్యార్థులను తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎపిఓ జనరల్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్

జి. పార్వతీశ్వరరావు, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, పిహెచ్‌ఓ చిట్టిబాబు, పిఏఓ యల్.రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, ఎంపీడీవో హరికృష్ణ, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, మల్లికార్జున్‌రావు, రాజేంద్రబాబు, ఎస్ఓ మార్తమ్మ, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్‌రావు, ఏఈలు, జెఇ లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..ఏజెన్సీ ప్రాంతంలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్‌వి రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏడు మండలాలకు సంబంధించిన వెలుగు డిపిఎంలు, ఏపిఎంలతో మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధిపై ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్‌వి రమణ, వెలుగు ఏపీడి దేగలయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఎపీఓ జనరల్ రమణ మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశాల మేరకు మహిళా సంఘాలు అభివృద్ధిపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నది, ఎంతమంది సభ్యులు ఉన్నది, మండలాల వారిగా ఆరా తీశారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులను సకాలంలో అప్పులు తీర్చుకునే విధంగా ఎప్పటికప్పుడు మహిళా సంఘాలతో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. శ్రీనిధి ఎప్పటికప్పుడు మహిళా సంఘాల సభ్యులతో కట్టించాలని ఆయన అన్నారు. అన్ని మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు మంజూరు చేయించే బాధ్యత సంబంధిత ఏపీఎంలపై ఉందని అదేవిధంగా బ్యాంకు మేనేజర్లతో ఏపీయంలు మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయుటకు ఎప్పటికప్పుడు సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపియంలు అపర్ణ, పరమేశ్వరరావు, కిషోర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది

– 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం 30, 35, 36, 37, 38, 39, 40 డివిజన్లకు సంబంధించి విజ్ఞేశ్వర ఆలయం ఎమ్మార్వో ఆఫీస్ నందు వెనుక వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీల్లో పింఛన్లు పెంపు కార్యక్రమం వెంటనే చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్లు దఫదఫాలుగా పెంచిందని, కూటమి ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచి పేదలను ఆదుకోవడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వేగంగా జరుగుతాయని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పక అమలు చేస్తుందని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటివి చేశామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ బండలు కార్యక్రమం ప్రారంభించ డానికి సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర పుననిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతి పథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు కూటమి నాయకులు మల్లిపూడి వీరు, ఎస్.కె.రహీమ్, బచ్చు శేఖర్, సంగిశెట్టి అశోక్, నల్లూరి శ్రీనివాస్ తులసీ, మల్లాడి గంగాధరం, దంగేటి సతీష్, ఎ.వి.డి. మెంటారావు, గదుల సాయిబాబా, గోపిశెట్టి బూరయ్య, పసుపులేటి వెంకటేశ్వరరావు, రాణి, విస్సంశెట్టి బాబ్జి,ఎం.డి. జిలానీ, మనోహర్ గుప్తా, బి.ఎస్.కృష్ణ, చాట్ల వీరబాబు,మద్దూరిబాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి

– ఏకలవ్య పాఠశాల సందర్శించిన పిఓ, సబ్ కలెక్టర్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఉపాధ్యాయులను ఆదేశించారు.గురువారం మారేడుమిల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పరిశీలించడం జరిగింది. ముందుగా విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థులను క్లాస్ రూమ్ లో ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలన్నారు. ఏకలవ్య స్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది,ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది అదేవిధంగా సిబ్బంది ఎంతమంది ఉన్నది ఆరా తీశారు. అనుమతులు లేకుండా ఇతరులను పాఠశాల లోపలికి అనుమతించరాదని ఆయన అన్నారు. పాఠశాల ఆవరణలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఏ రోజుకు ఆరోజు చదువుకుంటే పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ కావచ్చునని, అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వినాలని సూచించారు. అదేవిధంగా పాఠాలు అర్థం కాకపోతే మళ్లీ చెప్పమని ఉపాధ్యాయులను అడగాలని విద్యార్థులను ఆమె తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఏఉద్యోగాలు పొందాలనుకుంటున్నారో గోల్ పెట్టుకోవాలన్నారు. విద్యార్థులు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రుకి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఆమె తెలిపారు.విద్యార్థి గాలింపు పర్యవేక్షణ : మారేడుమిల్లి మండలంలోని జల తరంగిణి జలపాతం వద్ద ఈనెల 22వ తేదీన జరిగిన వైద్య విద్యార్థుల ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ గురువారం పరిశీలించడం జరిగింది. ప్రమాదం జరిగి ఐదు రోజులు కావస్తున్నా ఇప్పటివరకు హరదీప్ అనే విద్యార్థి ఆచూకీ తెలియకపోవడంతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీస్ రెవెన్యూ అటవీ శాఖ బృందాలు జలతరంగిణి దిగువన ఉన్న పల్లపు ప్రాంతాలు, పాములేరు వాగులోను ముమ్మరంగా గాలిస్తున్నారు. సంబంధిత అధికారులు, బృందాలతో ఐటీడీఏ పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన పెంచుకోవాలి

– సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి సైబర్ క్రైమ్ పై అవగాహన పెంపొందించుకోవాలని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాల పట్ల వ్యక్తిగత భద్రత పట్ల అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండి చదువు దృష్టిపై సారించి ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నవీన్ కుమార్, లెక్చరర్స్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ధవలేశ్వరంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు ఉన్న జక్కంపూడి సితారత్నం మెమోరియల్ కళ్యాణ మండపంలో పలు చట్టాలు ,సెక్షన్లపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యధార్శి కె. ప్రకాష్ బాబు "ప్రీ-అరెస్టు, అరెస్టు మరియు రిమాండ్ దశలలో అందుబాటులో ఉన్న న్యాయ సేవలు", "పోక్సో చట్టం, 2012 మరియు ఆంధ్ర ప్రదేశ్ విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీమ్, 2015 మరియు లైంగిక వేధింపులు మరియు ఇతర నేరాల బాధితులకు నల్సా వారి పరిహార పథకం, నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రీ- అరెస్టు, అరెస్టు మరియు రిమాండ్ దశలలో నిందితులకు/ ముద్దాయిలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలు గురించి వివరించారు. నిందితులను కస్టడీలోకి తీసుకునే ముందు అందుకు గల కారణాలను ఖచ్చితంగా నిందితునికి, అతని కుటుంబ సభ్యులకు తెలియ పరచాలన్నారు. అరెస్టయిన వ్యక్తికి విచారణ సమయంలో తనకు నచ్చిన న్యాయవాదిని కలిసే హక్కు ఉంటుందన్నారు. అలాగే న్యాయవాది లేని పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలను, ఉచిత న్యాయవాదిని పొందే హక్కు వారికి ఉందన్న విషయాన్ని వివరించాలన్నారు. నోటీసు, అరెస్టు మొదలుకుని, చార్జ్ షీట్, విచారణ, రిమాండ్ లాంటి ప్రతీ దశలోనూ నిందితుని హక్కులకు భంగం కలగకుండా పోలీసు అధికారులు తమ విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. "పోక్సో చట్టం, 2012 లోని వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. ఆంధ్ర ప్రదేశ్ విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీమ్, 2015 మరియు లైంగిక వేధింపులు మరియు ఇతర నేరాల మహిళా బాధితులకు నల్సా వారి పరిహార పథకం, 2018 ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న పరిహారం గురించి వివరించారు. ఈ సదస్సులో పాడేరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు జగదీష్ , రాజమహేంద్రవరం డి.ఎస్.పి సౌత్ జోన్ ఎస్. భవ్య కిశోర్, తదితరులు పాల్గొన్నారు .

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి - ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, దానిలో భాగంగానే పెద్దాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచడం జరుగుతుందని, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. గురువారం పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో స్థానిక వీర్రాజు కళ్యాణ మండపం వద్ద ప్రజావేదిక, ఇది మంచి ప్రభుత్వం 100రోజుల పాలన అభివృద్ధిపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం 100రోజులలో సంక్షేమ పరంగా ఎంతో మంచి పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రూ.వెయ్యి పెన్షన్ పెంచి రూ.4వేలు ఇవ్వడమే కాకుండా, మొదటి తారీఖునే ఇవ్వడం ఎంతో గొప్ప పరిపాలన దక్షతకు నిదర్శనమని, తెలిపారు. రానున్న దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండరీ పథకం అమలు చేస్తామని, అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని వివరిస్తూ, ప్రజల నుచి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులలో మంచి పరిపాలన అందించిందని, ఇకముందు ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం పోషకాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేశారు. న్యూట్రిషన్ ఫుడ్ కంపిటేషన్ నిర్వహించి, బహుంతులు అందజేశారు. అలాగే మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఎమ్మెల్యే రాజప్ప పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కెవి.పద్మావతి, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, కౌన్సిలర్ యర్రా శ్రీను, టిడిపి నాయకులు తూతిక రాజు, కొరిపూరి రాజు, అత్తెం వీరభద్రరావు, కుంది మాణిక్యం, కొల్లి రాజు, యండమూరి కృపాచందు, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, అడ్మిన్‌లు ఆచంట రవికిరణ్, పద్మశ్రీ, పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి

– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : గురువారం పట్టణం లైన్స్ క్లబ్ కళ్యాణమండపంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మొదటగా రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్స్‌లో ప్రదర్శనకు ఉంచిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలలో రక్తహీనతను నివారించే పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే పౌష్టికాహార మాసోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలలో రక్తహీనతను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.

బాల సంజీవని స్కీం ద్వారా అనుబంధ పోషకాహారం అందిస్తున్నామని, గర్భిణీలు, బాలింతలకు బాల సంజీవని పోషకాహార కిట్టును ఇవ్వడంతోపాటు కోడిగుడ్లు, పాలు, బియ్యం, నూనె, పప్పు వంటివి ప్రతినెలా అందిస్తున్నామన్నారు. చిన్నపిల్లల్లో పోషకాహార లోపాల వల్ల అనారోగ్యాల బారిన పడకుండా బాలామృతం ఫుడ్‌బ్యాగ్‌తోపాటుగా కోడిగుడ్లు, పాలు ప్రతినెల అందిస్తున్నామని తెలిపారు. బాలామృతంతో ఎలాంటి ఆహార పదార్థాలు తయారు చేసుకోవాలో తెలియక వృధా అవుతున్న నేపథ్యంలో బలామృతంతో వివిధ రకాల రుచికరమైన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో అవగాహన కల్పించడానికి ఆహార పదార్థాలు తయారు చేసి ప్రదర్శనలు ఉంచామన్నారు. గర్భిణీలు బాలింతలుగా ఉన్నప్పుడు వారు తీసుకునే ఆహారం మీదనే తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోతే పిల్లలకు పోషకాలు అందక అనారోగ్యాల బారిన పడతారని అనారోగ్యంతో జన్మించిన శిశువుల తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు.ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం గర్భిణీలు ప్రతిరోజు కొంచెం సేపు నడవాలని తెలిపారు. చిన్నపాటి వ్యాయామాలు రోజు చేయాలన్నారు. అనంతరం మంత్రి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిడిపిఓ వరాహలక్ష్మి, అంగన్వాడి యూనియన్ లీడర్ దుర్గ అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై కోవ్వూరు డివిజన్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

– శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
– మూడు నియోజక వర్గాల వారికీ విడివిడిగా శిక్షణ కార్యక్రమం
– జెసి చిన్న రాముడు

నిడదవోలు,మేజర్‌న్యూస్ : ఖరీఫ్ 2024-25లో ధాన్యం కొనుగోలు చేసే విధానంపై స్పష్టమైన అవగాహన కలిగిఉండాలని,ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.గురువారం నిడదవోలులోని మిల్లర్ అసోసియేషన్ భవనంలో కొవ్వూరు డివిజన్ పరిధిలోని అధికారుల, సిబ్బంది శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ, కొవ్వూరు డివిజన్ పరిధిలో 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో నిడదవోలు నియోజక వర్గంలో 46,గోపాలపురం నియోజకవర్గంలో 38, కొవ్వూరు నియోజకవర్గంలో 42 ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుసేవా కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం 126 మంది టెక్నికల్ సహాయకులు 126 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. అక్టోబర్ చివరి నాటికి ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆ మేరకు సాంకేతి బరమైన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యత తత్వం విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది జవాబుదారితనం, పారదర్శక విధానాల్లో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వారిగా అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని మాయిచ్చర్స్ మిషన్, ఇతర అనుబంధ మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సి ఉందన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఇది అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఇటువంటి సందేహాలను వాటిని నివృత్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలియజేశారు. ఉదయం9 గంటల నుంచి గోపాలపురం, మ.2 గంటల నుంచి నిడదవోలు, సా.4.00 గంటల నుంచి కొవ్వూరు నియోజక వర్గాలకు చెందిన అధికారులకి,అనుబంధ సిబ్బందికి 3సెషన్స్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలియ చేశారు. జిల్లా మేనేజర్ (సి ఎస్) టి.రాధిక ధాన్యం కొనుగోలు విధి విధానాలు ప్రభుత్వం జారి చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణా, అవగాహన కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఆర్ శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) టి.రాధిక, ఇంచార్జీ డిఎస్ వో ఎమ్. నాగంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఏఎస్‌వో జి. త్రినాథ్, మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ వ్యవసాయ, పౌర సరఫరాల, రెవెన్యు అధికారులు, సిబ్బంది,ఆర్ ఎస్ కె సాంకేతిక సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.